
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



మంగళవారం 2 ఏప్రిల్ 2024

# వేసవి వడదెబ్బ తగలకుండా...
# ప్రత్యేక చర్యలు..!




- చిన్నపిల్లలు , వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలి.
- మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయట ఎవరూ తిరగవద్దు.
- పరిశ్రమలు సినిమా హాల్స్ కమర్షియల్ కాంప్లెక్స్ లలో ఆసుపత్రిలలో అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలి.
- అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలి.
- వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులు పూర్తీ చేయాలి.
- వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష.

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

వివరాలు 4లో

# రైతులను... ఆదుకుంటాం, అధైర్య పడవద్దు..!

- కాంగ్రెస్ కరువుతెచ్చిందనడం విడ్డూరంగా ఉంది
- ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



వివరాలు 5లో

## రిపోర్టింగ్ పోర్టల్‌లో బాధితులు వివరాలు నమోదు చేసుకోవాలి

**: సిపి అనురాధ**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆగస్టు 2023 నాడు ప్రారంభించడం జరిగిందని సిపి అనురాధ సోమవారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి సైబర్ నేరాలలో లక్ష రూపాయలు నుండి ఆపై డబ్బులు పోగొట్టుకున్న బాధితులు వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు .లేదా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ https://cybercrime.gov.in వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 2 ఫ్లోర్ లో ఉన్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్కు వెళ్లి నేరుగా దరఖాస్తు ఇచ్చినచో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఒక రూపాయి నుండి 99,999 రూపాయల పోగొట్టుకున్నా ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు.

# 3 నుండి 30 వరకు ప్రత్యేక ఓటర్లు చైతన్య కార్యక్రమాలు

**జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈ నెల మూడో తేదీ నుండి 30వ తేదీ వరకు ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 3 నుండి 30వ తేదీ వరకు ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికలు అధికారి తెలిపారు.సోమవారం కలెక్టరెట్ లోని సమావేశమందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ఎన్నికలు నోడల్ అధికారులతో స్వీప్ కార్యక్రమాల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా శతశాతం పోలింగ్ జరిగేలా ఈ కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. కలెక్టరేట్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్వీప్ క్యాలెండర్ ను ఆమె ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం విజయవంతం కోసం జిల్లాలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు , డిపిఓ లు,ఏ ఈ ఆర్ వో లు, బిఎల్వోలు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల మూడవ తేదీన అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఆయా గ్రామాల ఓటరు జాబితాను బిఎల్వోలు ప్రదర్శించాలన్నారు. నాలుగవ తేదీన పారిశ్రామిక ప్రాంతాలలో ప్రభుత్వ కార్యాలయాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు . ఈ నెల 6 ,20 ,21, మే నెల 4, 5 తేదీలలో పట్టణ ప్రాంతాలలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, గెటడ్ కమ్యూనిటీలలో ఆయా ప్రాంతాల బిఎల్వోలు మున్సిపల్ కమిషనర్లు కలిసి అవేర్నెస్ గెటడ్ కమ్యూనిటీలలో ఆయా ప్రాంతాల బిఎల్వోలు మున్సిపల్ కమిషనర్లు కలిసి ఓటరు చైతన్య కార్యక్రమాల నిర్వహణతో పాటు పోలింగ్ తేదీని పోలింగ్ స్టేషన్ ల ఎక్కడెక్కడ ఉన్నాయో ఓటర్లందరికి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకుని యువ ఓటర్ల కోసం ఏప్రిల్ 16వ తేదీన వివో ఓటర్లతో 2కె రన్ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాలతో పాటు మున్సిపాలిటీలలో నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 18 తేదీన మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకొనే యువ ఓటర్లతో నియోజకవర్గ కేంద్రాలలో సైకిల్ ర్యాలీ నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 19వ తేదీన జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీన మహిళా ఓటర్ల చైతన్యం కోసం స్వయం సహాయక సంఘాలు జిల్లా సమైక్య మండల సమాఖ్య గ్రామ సమైక్యలలో రంగోలి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు 19వ తేదీన రైతులు రైతు కూలీల ను ఓటు హక్కు వినియోగించు కునేల చైతన్య పరచడం కోసం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించాలన్నారు. 22వ తేదీన ట్రాన్స్లేటర్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు 29వ తేదీన ఇంటింటికి తిరిగి ఓటు హక్కు వినియోగించుకునేలా ఫామ్ 12ట లను వికలాంగులకు సీనియర్ సిటిజెన్లకు అందించాలన్నారు. 30వ తేదీన అన్ని పాఠశాలలో కాలేజీలలో ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యత, ఓటింగ్ సంబంధిత ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు ఎంపీడీవోలు ఎంఈవోలు ఆధ్వర్యంలో నిర్వహించాలని సూచించారు. స్వీప్ 2024 కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం తమ పేరు నమోదు చేసుకునేలా ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేలా ఈ మూడో ఈనెల మూడవ తేదీ నుంచి 30వ తేదీ వరకు వివిధ రకాల చైతన్య కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బిఎల్ఓ లు ఎంపీడీవోలు ఏఈఆర్వోలు ఏఆర్వోలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం సభా వేదికల ఏర్పాటు మంచినీటి వసతి ఏర్పాటు ట్రాఫిక్ నియంత్రణ తదితర కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఈ కార్యక్రమా ఈ ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, స్వీప్ నోడల్ అధికారి జగదీరెడ్డి, ఎన్నికల నోడల్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# మంథన్ పాఠశాల ఆధ్వర్యంలో తెల్లాపూర్ చెరువులో వ్యర్థాల తొలగింపు

## - 28 కుటుంబాలకు డస్ట్‌బిన్‌లు పంపిణీ





హైదరాబాద్, ఏప్రిల్ 2024: చెత్త పేరుకుపోయి పర్యావరణానికి హానికరంగా ఉన్న హైదరాబాద్‌లోని తెల్లాపూర్ చెరువును మంథన్ పాఠశాల విద్యార్థులు శుభ్రపరి చారు.ఐ ఎస్ పీ చేంజ్‌మేకర్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా మంథన్ స్కూల్ హైదరాబాద్ సీఓఏపీ(కమ్యూనిటీ ఔట్రీచ్ అండ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్) క్లబ్ ఈ బాధ్యత తీసుకుంది. ఈ ప్రాజెక్ట్ పర్యావరణ నిర్వహణను ప్రోత్సహించడం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కలిగించడం,సమీపంలో నివసించే వారితో చురుకుగా పాల్గొనడం లక్ష్యంగా పెట్టుకుంది. చెరువు,పరిసరాల పరిశుభ్రత కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పని చేశారు. చెరువు సమీపంలో నివసించే నివాసితులు వ్యర్థాలను పారవేసే అలవాట్లను అర్థం చేసుకోవడానికి విద్యార్థులు ప్రాథమిక సర్వే నిర్వహించారు. ఈ సర్వే లక్షిత ప్రాంతాలను గుర్తించడంలో సహాయపడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు చెరువు పరిసర ప్రాంతాల చుట్టూ శుభ్రం చేశారు. ఎప్పటి నుంచో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర కాలుష్య కారకాలతో సహా చెత్తను తొలగించారు. నీటిపై వ్యర్థాలను పారవేయడం వల్ల కలిగే హానికరమైన ప్రభావంపై నివాసితులకు అవగాహన కల్పించారు. పొడి, తడి చెత్తను వేరు చేయడం, వ్యర్థాల నిర్వహణ పద్ధతులపై సమాచార సెషన్‌లు నిర్వహించారు. తెల్లాపూర్ చెరువు సమీపంలో నివాసం ఉంటున్న సుమారు 28 కుటుంబాలకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి రెండు డస్ట్‌బిన్‌లు ఇచ్చారు. ఒకటి పొడి చెత్త కోసం (నీలం స్టిక్కర్) ఇంకొకటి తడి చెత్త కోసం (ఆకుపచ్చ స్టిక్కర్) అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంపొందించిందన్నారు. సహజ వనరుల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించామని తెలిపారు. నివాసితులు కూడా చురుకుగా పాల్గొన్నారన్నారు. జీహెచ్ఎంసీ కూడా రంగంలోకి దిగిందన్నారు. క్లీనింగ్‌లో విద్యార్థులకు సహకరించేందుకు కార్మికులను పంపించిందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని చూస్తే గర్వంగా ఉందన్నారు. సమాజంలోని సమస్యల పరిష్కారానికి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

## వాల్వోలిన్ కమ్మిన్స్ ఇండియా తన ముస్కాన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ద్వారా మెకానిక్ కమ్యూనిటీ పిల్లలకు సాధికారత కల్పన

హైదరాబాద్: మేజర్ న్యూస్: ప్రముఖ గ్లోబల్ లూబ్రికెంట్ తయారీదారు, ఇంజిన్ ఆయిల్ ఉత్పత్తిలో అగ్రగామి అయిన వాల్వోలిన్ కమ్మిన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెకానిక్ కమ్యూనిటీకి స్థిరంగా మద్దతునిస్తూ, వారి నైపుణ్యాభివృద్ధికి సహాయం చేస్తూ, వారి సహకారాన్ని అందిస్తోంది. ఇటీవల, కంపెనీ మెకానిక్లకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి కుటుంబాలను సన్మానించడానికి ఢిల్లీలోని సంజయ్ గాంధీ ట్రాన్స్పోర్ట్ నగర్లో మెకానిక్స్ మీట్ను నిర్వహించింది.కమ్మిన్స్ ఇండియా వారి స్కాలర్షిప్ ప్రోగ్రామ్, నర్చరింగ్ బ్రిలియెన్స్ కింద ఇంజనీరింగ్ కళాశాల స్కాలర్షిప్తో విద్యార్థులను సత్కరిస్తుంది. ముస్కాన్ చొరవ డ్రైవర్లు, మెకానిక్లు, ఇడబ్ల్యుఎస్ కి చెందిన పిల్లలకు విద్యా సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, వాల్వోలిన్ కమ్మిన్స్ ఉద్యోగులు తమ పనివేళల వెలుపల వారి సమయాన్ని స్కాలర్షిప్ గ్రహీతలకు మార్గదర్శకత్వం వహించడానికి స్వచ్ఛందంగా అందించారు, వారికి జీవితంలోని వివిధ కోణాల్లో మార్గనిర్దేశం చేశారు. ఈ రోజు వరకు, స్కాలర్షిప్ ప్రణాళికలో కొనసాగుతున్న మద్దతుతో 3660 మంది పిల్లలకు ప్రయోజనం చేకూర్చింది.ముస్కాన్ స్కాలర్షిప్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాల ద్వారా, వాల్వోలిన్ కమ్మిన్స్ కమ్యూనిటీలకు సాధికారత కల్పించడానికి, యువ మనస్సుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటించారు. ప్రతి బిడ్డ వారి పరిస్థితులతో సంబంధం లేకుండా వారి కలలను కొనసాగించేలా అడ్డంకులను అధిగమించే అవకాశాలను సృష్టించాలని మేము విశ్వసిస్తున్నాము. గౌరవ్ డాంగ్, వైస్ ప్రెసిడెంట్ ఫైనాన్స్ ఆసియా, వాల్వోలైన్.వాల్వోలైన్ మేనేజింగ్ డైరెక్టర్ . సందీప్ కలియా, వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం పట్ల సంస్థ యొక్క నిబద్ధతను నొక్కిచెప్పిన ఈ చొరవ పట్ల గర్వాన్ని వ్యక్తం చేశారు. మెకానిక్ కుటుంబాల పిల్లల భవిష్యత్తును భద్రపరచడానికి ముస్కాన్ స్కాలర్షిప్ కార్యక్రమాన్ని ఆయన హైలైట్ చేశారు, సవాలు పరిస్థితులు ఉన్నప్పటికీ వారి ఆకాంక్షలను కొనసాగించడానికి వీలు కల్పించారు.



## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి-బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ ముప్పాల వేణు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆరోగ్యానికి,శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని,మ్యాచ్ పాయింట్ బాడ్మింటన్ అకాడమీ చైర్మన్ ముప్పాల వేణు అన్నారు. తమిళనాడు ఓపెన్ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అండర్-9 బాలికల విభాగంలో రాణించిన సాన్వి లట్టాలను సోమవారం ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ముప్పాల వేణు అభినందించారు. అనంతరం ముప్పాల వేణు మాట్లాడుతూ సాన్వి లట్టాల చిన్న వయస్సులోనే ఎంతో అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఆమె బ్యాడ్మింటన్ ఆటలో మరింత ప్రతిభను కనబర్చి,పలు విజయాలను సాధిస్తుందని ఆయన జోస్యం పలికారు. అండర్-11 విభాగంలోసైతం పోరాడి సెమి ఫైనల్‌కు చేరుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. తమ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదినుంచి సమ్మర్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు,ఈ అవకాశాన్ని బ్యాడ్మింటన్ ఆటపట్ల ఆసక్తి ఉన్నవారు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్నపల్లి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.





# ఇఫ్తార్ విందులో అజారుద్దీన్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. నవజవానే మొహల్లా రహ్మత్‌నగర్ వారు స్థానికంగా ఉన్న మజ్జిద్ ఏ బిలాల్ మజ్జిద్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎంపి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి మహ్మద్ అజారుద్దీన్ స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మగ్రిబ్ నమాజ్‌లో పాల్గొన్న అనంతరం అజారుద్దీన్ మజీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలతో కలిసి నిన్నటి ఉపవాస దీక్షను విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో మజ్జిద్ కమిటీ సభ్యులు సయ్యద్ అజీజ్ హుస్సేన్, యండీ మొహసీన్, ఇమ్రాన్, సర్వర్, అబ్రార్, సోను, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు, సూచిరిండియా అధినేత లయన్ కిరణ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు, ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని సూచిరిండియా అధినేత లయన్ కిరణ్ అన్నారు. సోమవారం మెర్క్యూరే హోటల్ లో సూచిరిండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ కిరణ్ మాట్లాడుతూ...ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. అనాథ ముస్లిం బాలలకు ఇఫ్తార్ విందు తో పాటు బట్టలు అందజేశారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నవారు రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్‌కు జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపిన వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానే శ్వర్ 60వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నాంపల్లి గృహకల్పలోని రాష్ట్ర సంఘం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదినోత్సవ వేడుకల కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ విచ్చేసి,ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కేక్ తినిపించి,జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు.

సూర్య



# రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## : అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే కొనుగోలు చేస్తామని సిద్దిపేట అడిషనల్ జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు సోమవారం మండల పరిధిలోని రవీంద్ర నగర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల మాటలకు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాలని ఆయన తెలిపారు ఏ గ్రేడ్ రకం ధర 2203 రూపాయలు రెండవ రకం2183 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ఆయన అన్నారు రైతులు పండించిన పంటను పొల్లు తాలు మట్టి బిడ్డలు లేకుండా 17 శాతం తేమ ఉండేటట్లు చేసి కొనుగోలు కేంద్రాలకు తేవాలని ఆయన సూచించారు ధాన్యం కొనుగోలు చేసిన మూడు నాలుగు రోజులలో వారి రైతుల అకౌంట్లో డబ్బులు పడతాయని ఆయన అన్నారు ధాన్యాన్ని తెచ్చేటప్పుడు రైతు తప్పకుండా వచ్చి ఐరిస్ చేయించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆయన సంపద అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఏవో ప్రియదర్శిని గ్రామ సామర్థ్య సభ్యులు గ్రామ తాజా మాజీ సర్పంచ్ లింగారావు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం ఉపసర్పంచ్ ఏపీఎం శ్రీనివాస్ గ్రామ సమైక్య సభ్యులు హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

## –డి.అంజయ్య, మండల విద్యాధికారి




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : నిజాంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ళ రుద్రప్ప మార్చి 31 పదవి విరమణ పొందిన సందర్భంగా ఈరోజు మండలంలోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గజ్జాల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని రుద్రప్ప సేవలను కొనియాడారు. సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రుద్రప్ప ను ఘనంగా సన్మానించారు. విశ్వ ఫౌండేషన్, అక్కల్ కోట శివపురి వారు తల్లిదండ్రులు లేని 5 మంది విద్యార్థులకు ?15 వేల రూపాయల ఆర్థిక సహాయం, రాత సామాగ్రి, స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.అంజయ్య, సి.ఎం.ఓ వెంకటేశం, ఏ.ఎం.వో అనురాధా,డిసిఇబి సెక్రెటరీ లింబాజీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు,పాఠశాల సిబ్బంది మరియు సీఆర్పీలు పాల్గొన్నారు.

# దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోకూడదు : డిపిఎం విద్యాసాగర్



మద్దూర్/మేజర్ న్యూస్ : దళారులను ఆశ్రయించి రైతులెవరు నష్టపోకూడదని డి.పి.ఎం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని నర్సాయపల్లి అర్జున్ పట్ల గ్రామాలలో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపిఎం బాబురావు తో కలిసి డి పి ఎం విద్యాసాగర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.పి.ఎం విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పించే మద్దతు ధర (ఏ) గ్రేడ్ ధర 2203/-రూపాయలు (బి)గ్రేడ్ ధర 2183/-రూపాయలు ప్రకటించిందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు తేమశాతం 17% మించకుండ ఉండేలా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చా రైతులు పట్టాదారు పాసుబుక్ బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డు జిరాక్స్ లను సెంటర్ నిర్వాహకులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బాబురావు, సీసీ సిద్ది మల్లయ్య, సిసి మహేందర్, వివో అధ్యక్షురాలు పోతుగంటి నవనీత, కార్యదర్శి ముస్త్యాల మంజుల, కమిటీ మెంబర్ సుశీల, మహిళా సంఘం సభ్యులు గ్రామాల రైతులు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి వదువుకు పుస్తే మెట్టెలు పంపిణీ



రాయపోల్ మేజర్ న్యూస్ ; ఇంటి పెద్దదిక్కులేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసి పెళ్లికి తమ వంతు సహకరం అందించడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామంలో నిరుపేద వధువు బైండ్ల అంజలి వివాహానికి పుస్తే మెట్టెలు, పెళ్లి చీర అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామానికి చెందిన బైండ్ల కవిత–యాదగిరి దంపతుల కూతురు అంజలి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగిందన్నారు. ఈ దంపతులకు కూతూరు, ఒక కుమారుడు ఉన్నారు. అంజలి తండ్రి యాదగిరి 10 సంత్సరాల క్రితమే అనారోగ్యంతో మరణించాడంతో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయారు. అస్సలే నిరుపేద కుటుంబం ఆడబిడ్డ పెళ్ళి చేయాలంటే తలకు మించిన భారంగా ఉంటుంది. అంజలి వివాహానికి ఎస్ఆర్ ఫౌండేషన్ తరఫున పుస్తె మెట్టేలు అందజేయడం జరిగింది. ఇంకా మానవతావాదులు ఎవరైనా ఉంటే నిరుపేద వివాహానికి సహాయం చేయగలరని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, అయేషా పర్వీన్, గ్రామస్తులు బైండ్ల నరేష్, సుధాకర్, బాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర సీఈవో శ్రీధర్



మద్దూర్/మేజర్ న్యూస్ : కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో శ్రీధర్ అన్నారు. మండలంలోని వల్లంపట్ల, కూటిగల్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం సీఈవో బోయిని శ్రీధర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో శ్రీధర్ మాట్లాడుతూ రైతుల పండించిన వరి ధాన్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. దళారులను ఆశ్రయించి మోసపోకూడదని నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి రైతులు వరి ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, వ్యవసాయ శాఖ అధికారి ని ఏ. ఈ. ఓ కల్పన, పిఎసిఎస్ సిబ్బంది వజ్జల ఉపేందర్, వల్లంపట్ల కూటిగల్ గ్రామాల రైతులు హమాలి కార్మికులు సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులెవరు మోసపోవద్దు

## – గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్



రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ మండల కేంద్రంలో సోమవారం ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏడిఏ బాబు నాయక్, ఎపిఎం దుర్గ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి ం గ్రేడ్ మద్దతు ధర 2203/- రూపాయలు, ః గ్రేడ్ 2183/- రూపాయలు ప్రకటించిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు తేమశాతం 17 మించకుండా ఉండేలా చూడాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యాప్తంగా 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులందరు ముందుగా ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను ధాన్యం కేంద్రాల వద్ద ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సిసిలు కిష్టయ్య, ప్రవీణ్, విఓఏ నర్సింలు, వివో లీడర్ రజిత , లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



మద్దూర్/మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన ఆలయంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం అర్చకులు పార్నంది ఆంజనేయ శర్మ, వైదిక నిర్వహణలో ప్రతిష్ఠోత్సవాన్ని శాస్త్రోపకంగా నిర్వహించారు. అదేవిధంగా అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో బోడిగం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రవీందర్ శర్మ, ప్రశాంత్, పానుగంటి తిరుపతయ్య, గౌడ సంఘం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి






- చిన్నపిల్లలు , వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలి.

మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయట ఎవరూ తిరగవద్దు.

- ఎండ వేడిని తట్టుకునేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

ఉపాధిహామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయాలి . ఉపాధి హామీ సిబ్బందికి మహిళా సంఘాల సభ్యులకు సన్ స్ట్రోక్ పై అవగాహన కల్పించాలి.

- పరిశ్రమలు సినిమా హాల్స్ కమర్షియల్ కాంప్లెక్స్ లలో ఆసుపత్రిలలో అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలి.
- అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలి.
- వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులు పూర్తీ చేయాలి .
- వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష.

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ సుఖకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బ ప్రభావాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు , ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజనీర్లు మండల ప్రత్యేక అధికారులు , డివిజనల్ పంచాయితి అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 05–లోపు పిల్లలు , 60 సంవత్స పెద్దలు , వృద్దులు , ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అన్నారు. ఉపాధి హామీ కూలీలు 12 గంటలలోపు పనులు పూర్తీ చేసుకోవాలి ఏప్రిల్ ,మే వేసవి తీవ్రత ఎక్కువగావుంటుంది , 12 నుండి 4 గంటలవరకు బయట తిరగవద్దు బయటకు వెళ్ళేటప్పుడు గొడుగు ,క్యాప్ వంటివి వినియోగించాలన్నారు., వాటర్ ఎక్కువగా తీసుకోవాలి , ఖీఖి పాకెట్స్ అందుబాటులోఉంచాలి . ఏపీఎం ,పి ఓ లకు ఫీల్డ్ సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలి , పట్టణాలలో , గ్రామాలలో సన్ స్ట్రోక్ పై విస్తృత ప్రచారం చేయాలి , ఎవరైనా వడదెబ్బకి గురైతే వెంటనే వారిని అత్యవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి, ఖిఊఉ , గ్రూపులకు అవగాహన కార్యక్రమాలు ఎర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీలను ఉదయం 7 నుండి 11 గంటలవరకు పనికల్పించాలి అంగన్వాడీ టీచర్స్ కు సన్ స్ట్రోక్ పై అవగాహనా కల్పించాలి, 108 వాహనం అందుబాటులో ఉండాలి ఖఊఅ , సబ్ సెంటర్ లలో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు.

అగ్నిమాపక శాఖ - పరిశ్రమలు , సినిమా హాల్స్ వ్, కమర్షియల్ కాంప్లెక్సలు ఆసుపత్రులు లలో , అగ్ని మాపక యంత్రాలు పరిశీలించాలి , అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

### తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా పఠిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు.

కలెక్టరేటు సమావేశ మందిరంలో, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు , ఆర్.డబ్ల్యూ .ఎస్. ఇంజనీర్లు మండల ప్రత్యేక అధికారులు , డివిజనల్ పంచాయితి అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాపై సమీక్షిస్తూ గ్రామాలలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో నీటి లభ్యత, సరఫరాలపై పర్యవేక్షిస్తుండాలని, పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, పనిచేయని చేతి పంపులు, బోరు పంపులను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు.90% బోర్వెల్స్ , పంపుసెట్స్ రిపేర్ పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. త్రాగునీటిపై సమీక్షిస్తూ.వేసవి కాలంలో గ్రామాలలో పట్టణాలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా పక డ్బందీ చ ర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. పనిచేయని బోరు బావులను, చేతి బోర్లను మరమ్మతులతో పునరుద్ధరించాలని, అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు.క్షేత్రస్థాయిలో మున్సిపల్ ఇంజనీర్లు, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజనీర్లు సమన్వయంతో త్రాగునీటి సక్రమ సరఫరా చేయాలని, నీటి లభ్యత, సరఫరాల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని, సమస్యలు ఏర్పడే ప్రాంతాలను గుర్తించాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ, మండల స్థాయి అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణతో త్రాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు.08455276155 డ్రింకింగ్ వాటర్ కంట్రోల్ రూమ్ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ కాల్కి అధికారులుస్పందించి చర్యలు తీసుకోవాలి .మిషన్ భగీరథ ఇంట్రా వర్క్స్ పూర్తిచేయాలి.వేసవి సెలవుల్లోఅమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులు పూర్తీ చేయాలి.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ల చే ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతుల మెరుగుకు సంబంధించిన పనులను వేసవి సెలవులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారుఇ ఇ, పి ఆర్, ఈ ఈ ఆర్ అండ్ బి, ఎం ఏ యు డి, ఆర్ డబ్ల్యు స్ ,ఈ డబ్ల్యూ ఐ డి సీ అధికారుల తో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్లలను, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ఏజెన్సీలను నియమించాలన్నారు. ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులు గుర్తించాలన్నారు.మౌలిక వసతుల కల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభ్యుత్వ పాఠశాలల్లో మిషన్ భగీరత్ త్రాగునీటి కనెక్షన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# రైతులకు సంఘీభావనీ తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలు కోటా విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సమన్వయ సమితి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు.. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కోట విడుదల చేసి పొద్దుతిరుగుడు కొనాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట మార్కెట్ యార్డులో సోమవారం రోజున నిరసన తెలుపుతున్న రైతులకు బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులతో కలిసి వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఆరుతడి పంటలను, వాణిజ్య పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించిందని..... అందుకే ఎక్కువమంది రైతులు వాణిజ్య పంటలవైపు మళ్లారని గుర్తు చేశారు.. కేంద్ర ప్రభుత్వ కోట ముగియడంతో సిద్దిపేట మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు కొనుగోలు నిలిచిపోయాయని అన్నారు.. మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన పొద్దుతిరుగుడు కొనుగోలు చేయకపోవడంతో ఇక్కడే పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ కోటా విడుదల చేసి పొద్దుతిరుగుడు కొనేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



బెజ్జంకిసూర్యన్యూస్: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం డీఆర్ డిఓ జయదేవ్ ఆర్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని ఆరబోసి కేంద్రానికి తీసుకురావాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో వరి మొదటి రకం మద్దతు ధర రూ.2203 సాధారణ రకం ధర రూ.2183 లుగా ప్రభుత్వం నిర్ణయించిందని.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించి లబ్దిపొందాలన్నారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఐకెపి సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డీపిఎం కరుణాకర్ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి,ఇంచార్జి ఎంపీడీవో అంజయ్య,ఎంపీఓ విష్ణువర్ధన్,ఏపీఎం నర్సయ్య, ఏఓ సంతోష్,ఏఈఓ లు,ఏఎంసీ సెక్రటరీ వెంకటయ్య,సూపర్ వైజర్ గంగారాం,సీసీలు,వీఏఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం



బెజ్జంకి,సూర్యన్యూస్: బెజ్జంకి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన బూట్ల సూర్య ప్రకాష్ ను సోమవారం అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేశ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లాధ్యక్షుడు బోనగిరి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు భూమయ్య,మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి శేఖుకుమార్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకుంటాం, అధైర్య పడవద్దు

- కాంగ్రెస్ కరువుతెచ్చిందనడం విడ్డూరంగా ఉంది
- ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



కోహెడ మేజర్ న్యూస్:ప్రకృతి వైపరిత్యాన్ని గుర్తించకుండా కరువు పేరుతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మిగార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తకు పదవులు వచ్చే విధంగా చూస్తామన్నారు. అలాగే కార్యకర్తలు సమన్వయంతో మెదిలి పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. వేసవికి ముందే భూగర్భ జలమట్టం పడిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమైందన్నారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని మాజీ సీఎం కేసీఆర్ అనడాన్ని ఆయన తప్పు పట్టారు. కరువుకు కాంగ్రెస్ కారణమని చేస్తున్న దుష్ప్రచారాన్ని గ్రామాల్లో ఖండిరచాలన్నారు. మీరు ఓట్లు వేస్తే మంత్రిని అయ్యానని, నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవచేస్తానన్నారు. గ్యారెంటీ స్కీములపై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిరచారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గానికి ఆయన ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎన్నికల్లో ప్రధాని మోడీ ఫోటో కాకుండా రాముడి ఫోటో పెట్టుకుని ఓట్లు అడిగే పరిస్థితి వచ్చిందని ఏద్దేవా చేశారు. నియోజకవర్గానికి సాగునీరు, త్రాగునీరు అందేవిధంగా తగు చర్యలు తీసుకుంటానన్నారు. ఇంకా కల్లాలకే ధాన్యం రాలేదు, కల్లాల దగ్గర పండుకుంటా అని ఎంపీ బండి సంజయ్ అంటున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందేలా చూడాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చెసేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని, ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పబ్బం గడుపుతున్నాయన్నారు.భూ తగాదాలను గ్రామస్థాయిలోనె పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేలవాలయం, నవగ్రహా ధ్వజ శిఖర యంత్రం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, మాజీ సర్పంచ్‌లు దొమ్మాట జగన్‌రెడ్డి, గొరిట్యాల లక్ష్మణ్, శెట్టి సుధాకర్, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్, బోయిని జయరాజ్, దూలం శ్రీనివాస్, అబ్దుల్ రఫీ, రాచూరి శ్రీనివాస్, రాజిరెడ్డి, గూడ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసిన బీజేపీ నాయకులు



కోహెడ మేజర్ న్యూస్ :పంటలు నష్టపోయి సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వంద రోజులలో రెండు లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు ఎకరాకు 15 వేల ఇందిరమ్మ రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12 వేలు, పంటనష్టపోతె నష్టపరిహారం, పంట కొనుగోలులో క్వింటలుకు 500 బోనస్ ఇస్తానని హామి ఇచ్చి అమలులో జాప్యం చేస్తున్నారన్నారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. బిజెపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ రైతు సమస్యలపై దీక్ష చేపడుతున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటుకపోయి సాగునీరు అందక పంటలు ఎండిపోయాయన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామిమేరకు రైతు కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర పంటల భీమాను అమలు చేసి రైతులతో పాటుగా రైతుకూలీలు భూమిలేని రైతులకు బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, మ్యాకాల రజినీకాంత్‌రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్‌యాదవ్, రామంచ రాంచంద్రరెడ్డి, కక్కర్ల దామోదర్, కంది సత్యనారాయణరెడ్డి, బండ సుమన్‌యాదవ్, చిగురు సంజీవరెడ్డి, ఎడమల రాజిరెడ్డి, ఏసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, చేపూరి తిరుపతి, చిట్టిరెడ్డి జైపాల్‌రెడ్డి, గాజుల వేంకటేశ్వర్లు, నాగు అజయ్, కందుకూరు రాములు, ఉత్తునూరు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ )వేంకటేశ్వర్లు
- కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి
- ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి.





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు( రెవెన్యూ) అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ (2023-24) ధాన్యం కొనుగోళ్ల సజావుగా నిర్వహించాలన్నారు . హవేలీ ఘనపూర్ మండలంలోని కొత్తపల్లి ,రాజాపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారుధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం చేయవద్దని ఆయన స్పష్టం చేశారు.మద్దతు ధరకే విక్రయించాలి. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు.రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ సారి ఐరిస్ యంత్రాలు కూడా పంపిస్తామని, ధాన్యం కొనుగోలు చేసినప్పుడు రైతు ఐరిస్ కూడా తీసుకోవాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. అందుబాటులో పరికరాలు..జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు వెంకటేశ్వర్లు వెల్లడించారు. టార్పాలిన్లు ,తూకం వేసే యంత్రాలు ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం చూసే మెషిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.

# పాంపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు సోమవారం నాడు మండల పరిధిలోని పాంపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం జరుపు కున్నారు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్ విద్యార్థుల నిర్దేశించి మాట్లాడుతూ స్వయం పాలన ద్వారా విద్యార్థులకు కొత్త ఉత్తేజంతోపాటు బాధ్యతలు తెలుస్తాయన్నారు. విద్యార్థులు చక్కగా చదివి తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలుగా మహేందర్, ఉపాధ్యాయులుగా శ్రీచందన, నవ్య శ్రీ,దీక్షిత ,భాగ్యశ్రీ,మురారి,దీక్షిత్ వ్యవహరించారు . ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు బహుకరించారు ఉపాధ్యాయురాలు భవాని విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై వెంకట్ రెడ్డి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన ఎస్సై వెంకట్ రెడ్డి మండల పరిధిలోని రాయికోడ్ చౌరస్తా వద్ద సోమవారం నాడు స్థానిక ఎస్సై మరియు సిబ్బంది వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు అనంతరం ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఒకవేళ డబ్బులు పట్టుపడితే వాటికీ సరియైన ఆధారాలు ఉండాలని ఎస్సై పేర్కొన్నాడు తదుపరి సరియైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానులు విధించారు ఎన్నికల నియా నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న తీగుల్ల పద్మారావుగౌడ్





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; అంబర్‌పేట్‌లోని రహత్ నగర్ మస్జిద్ సమీపంలో హబీబ్ ఫాస్ట్ ఫుడ్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. అంబర్ పెట్ శాసనసభ్యులు కాలేరు వెంకటేశ్ తో పాటు నేతలు, కార్పొరేటర్లు, మైనారిటీ ప్రముఖులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముస్లిం లు పవిత్రంగా నిర్వహించే ఉపవాస దీక్షలకు ప్రాముఖ్యత ఉందని, ఇఫ్తార్ విందు కార్యక్రమాలు పరమత సహనానికి ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు సుఖసంతోషాలతో రంజాన్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. జంట నగరాల ప్రజలు అన్ని పండుగలను పరస్పర సౌభ్రాతృత్వంతో జరుపుకుంటారని, అన్ని కులాలు, మతాల ప్రజల సహజీవనం కొనసాగుతోందని పద్మారావు అన్నారు. ఈ పరిస్థితే భవిష్యత్తులో కూడా కొనసాగి ముందు తరాల వారిలో స్ఫూర్తి నింపాలని అభిలషించారు. పెద్ద సంఖ్యలో స్థానిక మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

# వేసవి తీవ్రత దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండ ఉండేందుకు తగిన జాగ్రత్తలను పాటించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జె.వెంకటి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో ఏండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. వెంకటి కోరారు. తీవ్రమైన ఏండ,వేడి గాలులు వీచినప్పుడు ప్రజలు వడదెబ్బకు గురిఅయ్యే అవకాశం ఉందని,అందుకుగాను ముందు జాగ్రత్తలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏండలుఉ ఏక్కువగా ఉన్నందున బయటకు వెళ్ళినప్పుడుఉ తప్పని సరిగ్గా గొడుగును వాడాలని,ఏండకు బయటికి వెళ్ళిన సమయంలో తెల్లని లేదా ఇతర రంగుకల కాటన్,నూలు వస్త్రాలు ధరించాలన్నారు. నెత్తిపై టోపి లేదా రుమాలును పెట్టుకోవాలని, ఏండలో తిరిగినప్పుడు నీరు,ద్రావణాలు తప్పని సరిగ్గా ఏక్కువగా తీసుకోవాలని,ఉప్పు కలిపిన మజ్జిన,ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణమునుకాని, ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణమునుకాని తప్పని సరిగ్గా తీసుకోవాలని డా.జె. వెంకటి తెలిపారు. వీలైనంతవరకు ఏండలో తిరగకుండా ఉదయం 10గంటలలోపుకాని సాయంత్రం 5.00గంటల తర్వాతకాని పనులు చేసుకోవాలని,ఉపాధి హామీ కూలి పనులకు వె ళ్ళేవారు వారి వెంట కావల్సినంత నీటిని ఇతర ద్రావణాలను తీసుకువెళ్ళాలని, నీడకోసం టెంట్‌లను వేయించాలన్నారు.తప్పని పరిస్థితుల్లో ఏండలో తిరిగినప్పుడు తలనొప్పి,తల తిరగడం,తీవ్రమైన జ్వరం కలిగిఉండడం,మత్తు నిద్ర,కలవరింతలు,ఫిట్స్,పాక్షిక లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్ళిన వ్యక్తులను వడదెబ్బకు గురిఅయినట్లుగా గుర్తించవలెనని ఆయన తెలిపారు. వడ దెబ్బకు గురిఅయిన వ్యక్తులకు వెంటనే అందించవల్సిన ప్రథమ చికిత్స ఏమిటంటే నీడ ప్రాంతానికి చేర్పించాలని, చల్లని నీటిలో ముంచిన,తడి గుట్టతో శరీరమంతా తూడుస్తూ ఉండాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేంతవరకు ఈ విధంగా చేయాలన్నారు. వడదెబ్బకు గురిఅయిన వ్యక్తిని ఫ్యాను క్రింద పడుకోబెట్టాలని,దుస్తులను వదులుచేసి, శరీరానికి గాలి తగిలేటట్లు చూడాలన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను తరలించడానికి వెంటనే 108 అంబులెన్స్‌లకు ఫోన్ చేయాలని డా.జె. వెంకటి కోరారు. అంత ప్రమాదకరంగా లేకపోతే,వెంటనే దగ్గరలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి,ప్రథమ చికిత్స అందించాలన్నారు. ఈ సంవత్సరం ఏండలు,వడగాల్పుల తీవ్రత అధకంగా ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించడం జరిగిందని,ప్రతి వ్యక్తిపైన పేర్కొన్న తగిన జాగ్రత్తలు తీసుకుని వడదెబ్బకు గురికాకుండా తమను తాము రక్షించుకోవడమేగాక ఇతరులకుకూడా పైన తెలిపిన విషయాలను తెలియజేసి, ప్రాణాపాయ పరిస్థితులకు గురికాకుండా చూడవల్సిన బాధ్యత అందరిమీద ఉందని డా.జె. వెంకటి తెలిపారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఏన్నికల్లో అందరూ సమిష్టిగా కల్సి పనిచేసి,ఏన్నికలను విజయవంతం చేయాలని హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో, మలక్‌పేట్,ఉస్మానియా యూనివర్సిటీ,కోఠిలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను ఆయన సందర్శించారు.శిక్షణకు ఏంత మంది హాజరు అయ్యారని,ఏంతమంది గైర్హాజారు అయ్యారని శాఖలవారిగా గుర్తించి, శిక్షణకు గైర్హాజారు అయిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయవల్సిందిగా ఏ.ఆర్.ఓ. జ్యోతిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టరు శిక్షణ సందర్భంగా ఏర్పాటు చే సిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏన్నికల్లో జగిరిన త ప్పిదాలు మళ్ళీ జరగకుండా శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, ఏన్నికల్లో అందరు సమిష్టిగా పనిచేసి,విజయవంతం చేయాలన్నారు. భారత ఏన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ఏన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా పోస్టల్ బ్యాలెట్‌ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఏన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకోసం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని,ఏన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మే,3వ తేదినుంచి 8వ తేదివరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఫారం -12ను నింపి సంతకంచేసి ఇవ్వాలన్నారు. ఏన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంవద్ద తమ ఓటు హక్కును వినియోగంచుకోవాలి అనే అంశం ఎస్.ఎం.ఎస్. ద్వారా పంపడం జరుగుతుందన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో టాయిలెట్, తాగునీరు,కరెంట్,మంచినీటి సౌకర్యాలు ఉండేలా చూస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ.లు,పి.ఓ.లు,ఏ.పి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.



## వారం రోజుల్లోగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టవల్సిన మరమ్మతు అంచనా నివేదికను అందించాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతులకు సంబంధించిన పనుల తుది అంచానా నివేదికలను వారం రోజుల్లోగా ఇవ్వాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టి.ఎస్.ఎం.ఎస్. ఐ.డి.సి.,టి.ఎస్.డబ్ల్యు.ఈ.డబ్ల్యు. ఐ.డి.టి.ఎస్.ఈ.ఆర్.ఐ.సి. కంటోన్మెంట్ బోర్డు డిప్యూటీ ఈ.వో.,డిప్యూటీ ఐ.ఓ.ఎస్.,డి.ఎల్.ఎఫ్.,విద్యాశాఖ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టవల్సిన మరమ్మతు పనులపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలోని 562 ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం,పాఠశాలల్లో మేజర్ ,మైనర్ మరమ్మతులు,విద్యుత్ సౌకర్యం,పెయింటింగ్,బాలికలకోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.30.63కోట్ల నిధులను మంజూరు చేసిందని,అమ్మ,ఆదర్శ పాఠశాల ఛైర్మన్,హెచ్.ఎం.,ఏ.ఈ.,డి.ఈ.లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి ఫైనల్ ఏస్టిమేట్‌లను ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఏప్రిల్,4న వర్క్ షాప్‌ను నిర్వహించి,కార్యచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్,పి. కదిరవన్,జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి,టి.ఎస్.డబ్ల్యు ఐ.డి. ఏగ్జిక్యూటీవ్ ఇంజనీర్ షఫీ మియా,టీ.ఎస్.ఏం.ఎస్.ఐ.డి.సి.,ఈ.ఈ. చలపతిరావు,టి.ఎస్. ఈ.ఆర్ .ఐ.సి. ఈ.ఈ. విభన్‌కుమార్,కంటోన్మెంట్ బోర్డ్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఫణికుమార్,టి.ఎల్.ఎఫ్.సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ జన్మదినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ 60వ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం నాంపల్లి గృహకల్పలోని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్‌కు భారీ పూదీన దండను మెడలో వేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలిపి, కేక్‌ను తినిపించారు. ఈ వేడుకల్లో టి.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ,శ్యామ్,టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,కస్తూరి వేంకటేశ్వర్లు,టి.ఎన్.జి.ఒ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.హుస్సేనీ, సిటీ అధ్యక్షులు శ్రీకాంత్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్య నాయక్,గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హాసన్,రాష్ట్ర కోశాధికారి కె. ధన్‌రాజ్,సిటీ అధ్యక్షులు లక్ష్మణ్‌రావు,కార్యదర్శి శ్రీనివాస్‌తోపాటు రాష్ట్రంలోని 33 జిల్లాలనుంచి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులతోపాటు కార్యవర్గం ప్రతినిధులు విచ్చేసి,గడ్డం జ్ఞానేశ్వర్‌నుకల్సి కేక్ తినిపించి,ప్రత్యేకంగా జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ తన 60వ జన్మదినోత్సవ వేడుకలను అందరి సమక్షంలో ఘనంగా జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, తానుసైతం ఊహించలేదని, ఇంత పెద్ద సంఖ్యలో తోటి ఉద్యోగులు వస్తారని అనుకోలేదని,తనమీద,సంఘంపట్ల మీకు ఉన్న అభిమానానికి,తనను మనసారా ఆశీర్వదించినందుకు విచ్చేసిన టి.జి.ఓ.,టి.ఎన్.జి.ఓ.,నాల్గవ తరగతి ఉద్యోగులందరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తన జన్మదినోత్సవానికి ఇంత భారీగా నిర్వహించి,నాల్గవ తరగతి ఉద్యోగుల్లో ఏంతమేరకు ఐకమత్యం ఉందో చాటినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. చివరగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండూరు గంగాధర్ ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ జన్మదినోత్సవ వేడుకలకు విచ్చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకుగాను వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య

మంగళవారం 2 ఏప్రిల్ 2024

## బేతెస్డ పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం అధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం అపురూపమైన స్పందన 100కు పైన రక్తదానం చేసిన దాతలు డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నాల్కల్ మండలంలోని బేతెస్డ పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం రేజింతల్ శివారులో గల క్రీస్తు పురం పులిలోంక బెతేస్డ ప్రార్థన మందిరం అధ్వర్యంలో నిర్వహించిన అదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని ప్రజలు మరియు బెతిస్తా కుటుంబ సభ్యులు 100కు పైగా రక్తదానం ఇవ్వడం జరిగిందని డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు ముందుగా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ చంద్రశేఖర్ సిబ్బంది బ్లడ్ డొనేషన్ కౌన్సిలర్ విజయకుమార్ మరియు బెతిస్తా ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య ఈ యొక్క మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు రక్తం డొనేషన్ చేసిన వారికి సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి మంచి రక్తదానము మరియు కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా సంతోషకరమైనదని డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ గారికి అభినందించారు ఈయొక్క కార్యక్రమంలో బెతిస్తా కుటుంబ సభ్యులు మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి కాదు ఫీ.వీ ఒక శక్తి..!

- చరిత్రను తిరగ రాసిన మహనుభావుడు..!
- మాజీ ప్రధాని,భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ పి వి తనయుడు ఫీ.వీ ప్రభాకర్ రావు.



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని,భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ పీ.వీ నరసింహారావు వ్యక్తి కాదు ఒక శక్తి చరిత్రను తిరగరాసిన మహా వ్యక్తి అంటూ ఆయన కుమారుడు పీ వీ ప్రభాకర్ రావు అన్నారు. పీ.వి నరసింహారావుకి భారత ప్రభుత్వం ప్రకటించిన భారతరత్న అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా శనివారం నాడు అందుకొని హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా టీ.వై.జే.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు సోమవారం నాడు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పీ.వీ నరసింహారావు ఒక ఉన్నతమైన లక్షలతో ముందుకు సాగుతూ తనకు తాను దిశా నిర్దేశం చేసుకుంటూ ఉన్నత స్థితికి చేరుకొని ఈరోజు యావత్ భారతదేశం గర్వించదగ్గ వ్యక్తిగా చరిత్రలో నిలిచారని అన్నారు. మా తండ్రి గారికి దక్కిన పురస్కారాన్ని తన చేతులమీదుగా అందుకోవడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఎవరైనా జీవితంలో లక్ష్యాలను నిర్దేశించుకొని తల ఎత్తుకొని జీవించేలా ముందుకు సాగాలని చెప్పేవారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యులందరూ ఈరోజు ఉన్నత స్థితిలో ఉన్నారు అంటే తమ బాల్యంలో పీ.వీ తమకు బోధించిన బోధనలే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు పీ.వి ప్రభాకర్ రావు కుమార్తె జర్నలిస్ట్ దివ్య. ఉమ్మడి మెదక్ జిల్లా టీ.వై.జె.ఎఫ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు దాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దు

## -తోర్నాల, మందపల్లి లలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మధ్యవర్తులకు దళారులకు దాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దని డీపీఎం కర్ణాకర్ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి నిబంధనల ప్రకారం గా తేమ శాతం ఉండేలా చూసుకోవాలని నేరుగా వడ్లను ఐకెపి కొనుగోలు కేంద్రానికి తరలించేలా జాగ్రత్తలు వహించాలని రైతులకు తెలిపారు. ఆయనతో పాటు సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి లో ఎంపీడీవో మార్టిన్ లూథర్ కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏపీఎం విజయ, సీసీ హన్మంతా రెడ్డి, అర్బన్ ఎంపీఓ శ్రీనివాసరావు, అర్బన్ ఏపీఎం చంద్రం, మాజీ సర్పంచ్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన వడ్ల కొనుగోలు కేంద్రాలు

మిరుదొడ్డి/ అక్బర్ పేట - భూనీపల్లి ,మేజర్ న్యూస్ : మిరుదొడ్డి మండలంలో ధర్మారం , అక్బర్ పేట భూంపల్లి మండలంలో అక్బర్ పేట లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని ఏ పి ఎం కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి కోసిన వెంటనే కల్లాల వద్దనే ఎండబెట్టుకొని శుభ్రం చేసుకొని వచ్చినట్లయితే వెంట వెంటనే కాంటబెట్టి పంపించి అమౌంట్ వెంట వెంటనే వేయించడం జరుగుతుందన్నారు.అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యమైతే రూపాయలు 2203 కామన్ గ్రేడ్ ధాన్యం అయితే 2183 రూపాయల చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.



# పోలింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను క్షుణ్ణంగా తెలుసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ మను చౌదరి లోక్ సభ ఎన్నికల ప్రిసైడింగ్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం 06-మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిది ఎన్నికల ప్రిసైడింగ్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు లోక్ సభ ఎన్నికలు 2024 పోలింగ్ విధుల నిర్వహణ పై సిద్దిపేట ఆర్డీవో ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎన్నికల ప్రిసైడింగ్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఎన్నికల పోలింగ్ లో పాల్గొనే ప్రతి ఒక్క ప్రిసైడింగ్ అండ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు. మాక్ పోలింగ్ మొదలుకొని పోలింగ్ ముగింపు వరకు ప్రతి పనిని ఎన్నికల మార్గదర్శకళ ప్రకారం నిర్వహించి ధ్రువీకరించాలని




అన్నారు. అవసరమైతే ఈవీఎంల రీప్లేస్మెంట్, ఈవీఎంల పనితీరు, పిఓ, ఏపిఓ, ఓపిఓల ప్రత్యేక విధులు కచ్చితంగా తెలుసుకొని రూల్స్ ప్రకారం పని చేయాలని అదేవిధంగా ప్రిసైడింగ్ అధికారి డైరీ ని మెయింటైన్ చేయాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ విధులకు సంబంధించి ఎన్నికల అధికారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అని సౌకర్యాలను పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సదానందం, మాస్టర్ ట్రైనింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డైరీ ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ మెడికల్ గ జిటె డ్ ఆ ఫీ స ర్ స్ అసోసియేషన్ నూతన డైరీని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉద్యోగుల సంఘాల నాయకులు సహకరించి జిల్లాను రాష్ట్రస్థాయిలో నిలిపేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, స్టేట్ అర్గనైజింగ్ సెక్రటరీ కొండయ్య, ఏ ఓ రవీందర్ రెడ్డి, డిప్యూటీ



డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు శబ్ద ప్రకాష్, జమీరుద్దీన్, సూర్యప్రకాష్ గౌడ్, కాసిం, శ్రీమతి మాణిక్యమ్మ, డిప్యూటీ డెమో నవీన్ రాజ్ కుమార్ , టీఎన్జీవో మెడికల్ వింగ్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు